# యూనిట్ 3 15. కుందేలు తెలివి

కుందేలు ఒకరోజు ఊరికి బయలుదేరింది. దారిలో సింహం ఎదురైంది. కుందేలు అదిరిపడింది; తప్పించుకోబోయింది. "ఆగు! నిన్ను వదిలిపెట్టను," అంది సింహం కోపంగా. కుందేలు గజగజ వణికింది. "నన్ను వదిలిపెట్టండి," అని వేడుకుంది. "అయితే నేనడిగే పొడుపుకథకు విడుపు చెప్పు; వదిలిపెడతాను," అంది. భయపడుతూనే "సరే!" అంది కుందేలు. సింహం ప్రశ్నలు అడగడం మొదలుపెట్టింది.

సింహం : తెల్లటి పొలంలో నల్లటి విత్తనాలు, చేత్తో చల్లుతారు, నోటితో ఏరుతారు. ఏమిటవి?

కుందేలు : అక్షరాలు.

సింహం : చెయ్యని కుండ, పొయ్యని నీళ్లు, వెయ్యని సున్నం, తియ్యగనుండు. అదేమిటి?

కుందేలు : కొబ్బరికాయ.

సింహం : అడవిలో పుట్టింది, అడవిలో పెరిగింది, మా ఇంటికొచ్చింది, తైతక్కలాడింది. ఏమిటో చెప్పు?



కుందేలు : అబ్బో! చాలా తికమకగా అడుగుతున్నారు. కవ్వం, ప్రభూ!

సింహం : తోక ఉంటుంది, జంతువు కాదు. ఆకాశంలో ఎగురుతుంది, విమానం కాదు. ఏమిటో చెప్పు.

కుందేలు : గాలిపటం.

సింహం : తండ్రి గరగర, తల్లి పీచుపీచు, బిడ్డలు రత్నమాణిక్యాలు, మనుమలు బొమ్మరాళ్ళు. ఏమిటది?

కుందేలు : పనసపండు.

సింహం : అంతులేని చెట్టుకు అరవై కొమ్మలు, కొమ్మ కొమ్మకు కోటిపూలు, అన్ని పువ్వుల్లో రెండే రెండు కాయలు ఏమిటో చెప్పు.

కుందేలు : ఆకాశం, నక్షత్రాలు, సూర్యుడు, చంద్రుడు ప్రభూ!

సింహం : చిన్నదానివైనా చాలా తెలివిగా జవాబులు చెప్పావు. నిన్ను వదిలేస్తున్నా; వెళ్లు.



"హమ్మయ్య! తప్పించుకున్నాను" అంటూ కుందేలు అక్కడినుంచి పరుగులు తీసింది.

© SCERT not to be republished



## ఇవి చేయండి



### I వినండి - మాట్లాడండి



(అ) పాఠంలో ఉన్న బొమ్మలో కుందేలు, సింహం ఏం మాట్లాడుకుంటున్నాయో చెప్పండి.

(ఇ) పాఠంలో ఉన్న కథను మీ సొంతమాటల్లో చెప్పండి.

(ఈ) కుందేలు స్థానంలో మీరుంటే ఏమి చేస్తారో ఊహించి చెప్పండి.

(ఉ) కింది బొమ్మలు చూడండి. వాటిని గురించి మాట్లాడండి.


కప్ప


చెప్పులు


కప్పు


చిప్పలు


కొబ్బరికాయ


డబ్బా


డబ్బు



సబ్బు


అమ్మ


బొమ్మ


కొమ్మ


తుమ్మెద


రొయ్య


ఉయ్యాల


పొయ్యి


నుయ్యి

© SCERT not to be republished

## II చదవండి



(అ) కింది పదాలను చదవండి.

| | | | | |
|---|---|---|---|---|
| కప్ప | పప్పు | కప్పం | కొబ్బరి | కొబ్బరాకులు |
| చిప్ప | అప్పు | ఉప్పెన | డబ్బా | అరబ్బుదేశం |
| గొప్ప | కొప్పు | తప్పెట | సబ్బు | మబ్బు |
| చెప్పు | కప్పి | మొప్పలు | జబ్బు | దిబ్బరొట్టె |
| దప్పిక | డప్పు | అప్పుడు | అయ్య | చెయ్యి |
| అమ్మ | తుమ్ము | తమ్ముడు | కొయ్య | వెయ్యి |
| బొమ్మ | కొమ్ము | గుమ్మడి | రొయ్య | నెయ్యి |
| కొమ్మ | రొమ్ము | అమ్మాయి | పెయ్య | పొయ్యి |
| రెమ్మ | కమ్మరి | చిమ్మచీకటి | గొయ్యి | నుయ్యి |
| కమ్మ | కుమ్మరి | తాటికమ్మ | | |

(ఆ) కింది వాక్యాలను చదవండి.

1. కొయ్యబొమ్మా, కొయ్యబొమ్మా
   కొలువుదీరిన కొయ్య బొమ్మా,
   కమ్మనైన పాటలతో
   గమ్మత్తైన ఆటలతో
   అలరించే ఆటబొమ్మ.



2. అబ్బో అబ్బో సబ్బుబిళ్ళ
   డబ్బులు పెడితే దొరికే బిళ్ళ
   అప్పయ్య తెచ్చిన గొప్పబిళ్ళ
   మురికిని పోగొట్టే బిళ్ళ

(ఇ) పాఠంలోని ' ్ప, ్బ, ్మ, ్య ' ఒత్తులున్న అక్షరాలు గల పదాలను గుర్తించి గీత గీయండి. అలాంటివి మరి కొన్ని రాయండి.

© SCERT not to be republished

## III రాయండి



(అ) కింది ఒత్తు అక్షరాల గుణింతాలను చదవండి. రాయండి.

| | ✓ | ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ప | ప | పా | పి | పీ | పు | పూ | పె | పే | పై | పొ | పో | పౌ | పం |
| ప | ప్ప | | | | | | | | | | | | |
| బ | బ | బా | బి | బీ | బు | బూ | బె | బే | బై | బొ | బో | బౌ | బం |
| బ | బ్బ | | | | | | | | | | | | |
| మ | మ | మా | మి | మీ | ము | మూ | మె | మే | మై | మొ | మో | మౌ | మం |
| మ | మ్మ | | | | | | | | | | | | |
| య | య | యా | యి | యీ | యు | యూ | యె | యే | యై | యొ | యో | యౌ | యం |
| య | య్య | | | | | | | | | | | | |

© SCERT not to be republished

(ఆ) ‘ ్ప, ్బ, ్మ, ్య ’ ఒత్తులను సరైన చోట చేర్చి రాయండి.

కొబరినీళు – గొపలు చెపకు –

అబాయిపెళి – అమ కమని పాట –

డబారేకులు – వియాలవారి కయాలు –

మిరియాల అపడం – రుబురోలులో బియం –

(ఇ) కింది పదాలను చదవండి. గీతగీసిన అక్షరాల తేడాను గమనించండి.

ఉదా: కరూరం – కర్పూరం కారికుడు – కార్మికుడు

జరనీ – జర్మనీ విద – విద్య

(ఈ) కింది పదాలను, వాక్యాలను చదవండి.

నేర్పు తర్పణం నిర్భయం ఓర్పు ఆర్భాటం

తూర్పు సమర్పణ నిర్బంధం అద్భుతం దర్పణం

| | | | | |
|---|---|---|---|---|
| సమయస్ఫూర్తి | గర్భగుడి | అర్భకుడు | పాన్పు | కర్పూరం |
| సందర్భం | లక్ష్మి | కార్మికుడు | శిష్యుడు | విద్య |
| నిర్మల | శర్మ | త్యాగం | సఖ్యత | తీర్మానం |
| చార్మినారు | వ్యాధి | తథ్యం | నిర్మాణం | జన్మభూమి |
| ధైర్యం | సామాన్యం | సన్మానం | పద్మావతి | శౌర్యం |

**(ఉ) ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. కుందేలు ఎలాంటిది? కుందేలు గురించి 5 వాక్యాలు రాయండి.
2. "సింహం" కుందేలును ఏఏ పొడుపు కథలు అడిగింది?
3. మీకుతెలిసిన మరికొన్ని పొడుపు కథలు రాయండి.

## IV సృజనాత్మక వ్యక్తీకరణ



**(అ) పాఠంలోని సంభాషణను కథ రూపంలో రాయండి.**

## V ప్రశంసాపూర్వకమయిన పనులు / ప్రాజెక్టుపనులు



**(అ) పాఠంలో పొడుపు కథలు చదివారు కదా! ఇలా మరికొన్ని పొడుపు కథలను సేకరించి రాయండి. వాటి గురించి చెప్పండి.**



### నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | పాఠం చిత్రం గురించి మాట్లాడగలను. కథను సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | పాఠంలోని సంభాషణను ధారాళంగా చదవగలను. ్మ, ్భ, ్థ, ్య ఒత్తుల పదాలను పాఠంలో గుర్తించగలను. | ఔను / కాదు |
| 3. | ్మ, ్భ, ్థ, ్య ఒత్తుల పదాలను, వాక్యాలను చదవగలను, రాయగలను. | ఔను / కాదు |
| 4. | ్మ, ్భ, ్థ, ్య ఒత్తుల పదాలను, వాక్యాలను చూడకుండా రాయగలను. | ఔను / కాదు |
| 5. | పాఠంలోని సంభాషణను కథ రూపంలో రాయగలను. | ఔను / కాదు |

©SCERT not to be republished